
డా॥ వి.వి.బి.
రామారావు
కారణం

కంపెనీ పేరు అచ్చువేసి ఉన్న కవరు చూసి పోస్ట్‌మాన్‌ను థేంక్ చేసింది పద్మావతి. ఆశగా, ఆతృతగా కవరు చింపింది లోపల పెద్ద ఉత్తరం "మైడియర్ పద్మావతీ-నేను నిన్ను పిలవదలుచుకున్న పిలుపు ఇది కాదు తేటతెల్లమైన తెలుగూ కాదు ఎబ్బెట్టుగా అనిపిస్తోంది. మేనకోడలు పద్మావతికీ ఇదీ బాగున్నట్టు లేదు-చిరంజీవి సౌభాగ్యవతి పద్మకి-బెటర్-బట్ ఏమిటో ఛాందసంగా ఉంది.

మొదటిసారి నీపేర ఉత్తరం రాస్తున్నాను. తెలుగులో రాయాలని పట్టుదల. అక్షరాలు తప్పలుంటే మన్నించు. తెలుగు రాయడం మాట అటుంచి చదవడమూ అలవాటు తప్పిపోయి ఈ మధ్యనే దృఢనిశ్చయంతో రివైవ్ చేసుకుంటున్నాను పరభాష విసుగొచ్చింది. కాని స్వభాష మరచిపోయిన స్థితి. కొన్ని జీవితాలంతే! దాని మాటకేంగాని ఇక ఈ ఉత్తరం సంగతి. ఎంతో ముఖ్యం అయితేగాని రాయనని నువ్వు తెలుసుకునే ఉంటావు.

అమ్మ, ఆదే మీ అమ్మమ్మ ఓ పక్కనుంచి ఆతృతగా చూస్తూ ఇలా అంటూ ఉండీ ఉంటుంది "ఎంపికే అంత ఆదుర్దా! మరి నీ-చేజేతులా నీకివ్వగలిగిన ఉద్యోగం మామయ్య మరొకరికెందుకిస్తాడు? ఆగెలాగూ వస్తుంది నువ్వు ఢిల్లీ వెళ్ళినా వెళతావు. అలా కాలుగాలిన పిల్లిలా తిరగకపోతే కాస్త పనిసా ... కూడదూ".

నీకో ... లం మనిషి ఉన్న ఒక్క ... ఎందుకు కొంగా కుండా పోయాడన్న దిగులు అమ్మ ఏదో అంటూ ఉంటుంది—చదువుకున్న దానివి పట్టించుకోకు.

అబ్బ-తెలుగులో రాత చాలా కష్టం సుమా! ఆలోచనపరిగెత్తుతున్న వేగానికి కొంతయినా దగ్గరగా వస్తుంది ఇంగ్లీషు షార్ట్‌హాండ్ ఎలాగూ ఉండనే ఉంది. ఇంగ్లీషులో స్టెనోకి డిక్టేట్ చెయ్యడం ఇష్టంలేక-తెలుగు రాయాలని ముచ్చటపడి రాస్తున్నా! ఏం చెబుతున్నానూ-తెలుగుభాష-కాదు లిపి-అక్షరాల వంకరలతో తిరిగి తిరిగి వస్తున్న ఊహ కాస్తా ఇంకిపోతుంది. తెలుగులో డిక్టేషన్ తీసుకోగలిగిన మనిషి దొరికితే ఎంత బావుణ్ణు

కాని ఇప్పుడు అనుకొని ఏం లాభం.

ది పాస్ట్ ఈజ్ డెడ్ ఎండ్ ది ఫ్యూచర్ ఈజ్ బ్లీక్-అయినా ఆడవాళ్ళు ఇటు ఉద్యోగం అటు భర్తా, లేకపోతే అటు ఉద్యోగం ఇటు భర్తా కత్తిమీద సాము. అవివాహితగా ఉండిపోవడం ఏ మాత్రం వాంఛనీయం కాదు ఎంతో అనుభవంతో చెబుతున్నాను. కేవలం అమ్మమ్మమాటగా తీసెయ్యకు. ఎంతో ఆలోచించి నే తీసుకున్న నిర్ణయం తీసుకున్నాను. కోప్పడకు.

ఇప్పుడు బాంబే ఆఫీసులో పనిచేస్తోంది అపరాజిత నా దగ్గర పనిచేసింది. నేనంటే ఎంతో గురి. ఎంతో అభిమానం... ఎంతో... అల్లాంటివి బయటకు అనవలసినవి కావు కాగితం మీద పెట్టే సాహసం నాకు స్తూ లేదు.

రెండేళ్లు పంచేళ్ళ నేను ఉండబట్టలేక పోయాను అయామ్ సారీ మధూ

నా పిల్లల తండ్రి స్థానాన్ని నీ కివ్వలేను. బాధపడకు. ఇది బ్రతుకు-బద్ధలవుతే మరి అతుక్కోదు. నీకు కష్టం కలిగించడం నాకు ఇష్టంలేదు. కుటుంబం ఒక బరువు, ఒక బాధ్యత- మనలాంటి మనుషులకు ఒక క్రమశిక్షణ. నన్ను మరచిపొమ్మని నిన్ను అడగడం కంటె నేనే దూరంగా తప్పుకోవడం శ్రేయోదాయకమనిపిస్తోంది"

అవిడ నాతో మాటాడిన నిజాలు, మరచిపోలేని మాటలు, రెండు బాధ్యతలను నిర్వర్తించడంలో వచ్చే ఒడుదుడుకులను నేను కళ్ళారా చూశాను

అప్పటికి అనుభవం సంపాదించాలన్న అహంకారం నన్ను స్వేచ్ఛాప్రియుణ్ని చేసింది. నేను బందిఖానా అనుకున్నది నిజమైన స్వేచ్ఛ అనీ, ఆనందమనీ, తృప్తినిచ్చేదని ఇప్పుడు నేను తెలుసుకున్నా ఉపయోగం లేనిది. నువ్వు ఉపయోగపడతావని ఈ ప్రయత్నం.

మనిషి అహంకారం మహా చెడ్డది ఓడిపోతూ గెలుస్తున్నాననుకుంటాడు. అపరాజిత వెళ్ళిపోయింది. మరో అరుంధతి వచ్చింది. ముగింపు మామూలే. నాకు ఏలోటూ లేదు, తృప్తి తప్ప.

నాలో వైరాగ్యము పెరిగింది.

అమ్మ గోలచేసి పీడికిత చెప్పి లాభం లేదనుకొని నా దగ్గరనుంచి వెళ్ళిపోయి మీ ఇంట్లోనే ఉంటోంది. అన్నీ తెలిసిన మూర్ఖుడినట నేను. ఎంత బాగా చెప్పింది,

ఇది బహుశా నీకు ఇంతవరకూ పూర్తిగా అవగతం కాని విషయమై ఉండవచ్చు జీవితంలో మనం పోగొట్టుకున్నదాన్ని అహంకారంతోనైతేనేం అజ్ఞానంలోనైతేనేం నీకు కావలసిన వాళ్ళు పోగొట్టుకున్నారంటే ఎదురుగా నుంచుని వారించకుండా ఉండగలవా?

నేనూ ఉండలేకపోయాను. అదే ఈ ఉత్తరం వెనుక ముఖ్య కారణం. జీవితంలో ఏది ముఖ్యం?

ఇంటికి వచ్చేసరికి ఎదురయ్యే పిల్లలూ, అలసిన ముఖంతో మొహం నిండా బొట్టుతో శ్రీమతి-ఇదీ ఈ రోజు నేను పొందలేక పోయిన సుఖం-నన్ను వేధిస్తున్న అసంతృప్తి. అరుంధతి దైతేనే అపరాజిత దైతేనేం నాకు కావలసినది ఆఫీసు పాత్రకాదు. గృహిణీరూపం. ఆమె నాకు ఇవ్వగలిగింది మొదటిదిరెండవది. సరియైన వయసులో అక్కరలేదనుకున్న దురదృష్టవంతుణ్ని నేను.

నాలో పూర్వం హుషారు లేదని వేదాంతినై పోయాననీ టీటీసి ఇంగ్లీషులో కిలకిలలాడింది కమిటీ మీటింగుకు వచ్చిన అపరజిత.

"నీ పిల్లల్ని తీసుకురాలేదా?" అని అడిగాను. 'వేదాంతిలాగా నవ్వి' గంజి పెట్టిన నేత చీరల గరగరలు కోసం మోజు పడిన రోజులు పోయాయి, అపరాజిత ఓవిధంగా డిస్ ఎ పాయింట్ అయిందని గ్రహించాను. నో రిగ్రెట్స్. కాని ఒకటి నిజం. రెండు పరస్పర విరుద్ధ ఆనందాలు కావాలనుకుంటే రెండూ రావడం అసంభవం.

అందులో ఏది ముఖ్యమో ఏది సత్యమో తెలుసుకోడానికి వివేకం అవసరం. మరో విషయం- వచ్చినదానితో తృప్తి పడలేక పోవడం మనిషి నైజం. నవలను చదివే వయసు- సినిమాలు సిగ్గు పడకుండా చూసే వయసు- ఇప్పుడు సినిమాలు చూస్తే నిజంగా నాకు సిగ్గువేస్తోంది- చదువుకున్న మనసు- జాగ్రత్తగా నీ మనసులో ఆవేశం లేకుండా. నా అంతర్యాన్ని అర్థం చేసుకో- చేసుకో గలవనీ, చేసుకుంటావనీ నమ్ముతున్నాను. నీకంటే పెద్దవాడిని. పెద్దల దృష్టిలో, ఎట్‌లీస్ట్, అమ్మ దృష్టిలో చెడిపోయిన వాడిని. అయినా చెప్పే హక్కు నాకుందని నా విశ్వాసం. వినే వివేకం నీలో ఉంటుందనే ఆశ.

దస్తూరీ బోధపడక ఉత్తరం పక్కన విసిరేస్తావేమోనన్న భయంతో చాలా జాగ్రత్తగా రాస్తున్నాను. సాంతం జాగ్రత్తగా చదువ్.

ఇక స్వగతం.

నేను ఎమ్ కామ్ పాసయిన తర్వాత, ఆ ఊళ్లోనే ఉద్యోగం వచ్చింది. అమ్మ- అప్పటికి నాన్నగారూ ఉన్నారు- నాన్నగారూ చెబుతూనే ఉన్నారు అంత దూరం ఎందుకెళతావ్ లే అని- దూరంగా వెళ్లి విలాసంగా బతకాలనుకున్నాను.

—సుఖానికి లోటులేదు. మరి తృప్తి?- ఇహ దాని కోసం పాకులాడి లాభం లేదు.

అసలు నేను చెప్పాలనుకున్న విషయం నీకు అవగతమైందో లేదో- ఇతరుల అనుభవాలనుంచి మనము వెలుగు తీసుకోవాలన్నది కేవలం ప్లాటిట్యూడ్ కాదు -నేను పాల్పడిన అహంకారానికి పాల్పడకుండా, నేను వేసిన తప్పటడుగు వేయకుండా, సంతృప్తికరమైన జీవితాన్ని కోరుకో.

నీతో పాటు ఇంటర్వ్యూకి మన ప్రాంతం అబ్బాయి ఒకతను వచ్చాడు. ఎప్పుడూ స్వంతం కోసం ఏదీ అడగని వాడిని, ఆ అబ్బాయికి ఉద్యోగం ఇమ్మని మేనేజింగ్ డైరెక్టరును అడిగాను. ఆ అబ్బాయి వచ్చి చేరాడు నిన్ననే ఇక్కడ ఉన్న వాళ్ళ అక్కగారింటికి వెళ్లి మాట్లాడాను. నీ ఫోటో చూసి (ఇంటర్వ్యూకి వచ్చినపుడే నిన్ను చూశాడట) పెళ్లికి ఒప్పుకున్నాడు. అబ్బాయి ఫోటో మీ నాన్నకు రెండు మూడు రోజుల్లో పంపిస్తాను.

ఉద్యోగం చెయ్యాలన్నకోరిక తీరకపోయినా, పెళ్లి వాసం- అంతకంటె విలువైనదీ ముఖ్యమైనదీ నీకు కలుగ చెయ్యాలనే ఇలా చేశాను. నా ఎంపికను నువ్వు ఆమోదిస్తావని ఆశిస్తూ

ఆశీస్సులతో

మావయ్య మధు